జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISH IN HYDERABADH | సంపుటి : 01 సంచిక : 203 | SANDESHAM TIMES | శుక్రవారం 19 - 12 - 2025 | SANDESHAM TIMES TELUGU DAILY

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.



## నేరాలు ఎందుకు పెరిగాయి?

**కొన్ని జిల్లాల్లో నేరాలు పెరగడంపై చంద్రబాబు అసంతృప్తి**

**శాంతిభద్రతలే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని స్పష్టీకరణ**

**రాష్ట్రవ్యాప్తంగా 5.5 శాతం నేరాలు తగ్గాయన్న డీజీపీ**

**అన్నమయ్య, నెల్లూరు, గుంటూరు జిల్లాల్లో విశ్లేషణకు ఆదేశం**

ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ : రాష్ట్రంలో పోలీసింగ్ అంటే నేరస్థుల్లో భయం కలగాలని, శాంతిభద్రతల విషయంలో ఏమాత్రం ఉపేక్ష వద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కొన్ని జిల్లాల్లో నేరాల సంఖ్య పెరుగుతున్న తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో జిల్లా ఎస్పీలు, కలెక్టర్లతో శాంతిభద్రతలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో క్రైమ్ రేట్ మొత్తం మీద తగ్గినా, కొన్ని జిల్లాల్లో మాత్రం ఆందోళనకరంగా పెరగడానికి గల కారణాలను క్షుణ్ణంగా విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు. "అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో నేరాలు ఎందుకు పెరిగాయో లోతుగా అధ్యయనం చేయాలి. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ఆస్తి సంబంధిత కేసులు ఎక్కువగా నమోదు కావడానికి కారణాలేమిటి? శాంతిభద్రతల పరిరక్షణే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. జిల్లాల మధ్య నేరాల రేటులో ఇంత వ్యత్యాసం ఉండటంపై దృష్టి సారించాలని సూచించారు. అంతకుముందు, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గతంతో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా

మిగతాది 2 లో...



## కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరు

**ఆయనతో ప్రయోజనం లేదని గజ్వేల్ ప్రజలకు అర్థమైంది: రేవంత్ రెడ్డి**

- పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు వచ్చాయన్న ముఖ్యమంత్రి
- కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఒక్క ఎన్నికను కూడా గెలవలేదని విమర్శ
- 2029 ఎన్నికల్లోనూ ఇవే పునరావృతమవుతాయని వ్యాఖ్య.....

తెలంగాణ, సందేశం టైమ్స్ : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరని, అందుకే ఆయనతో ఎలాంటి ప్రయోజనం లేదని గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు ఇచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని ఆయన అన్నారు. 12 వేలకు పైగా గ్రామపంచాయతీల్లో 7,500కు పైగా కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు. కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఒక్క ఎన్నికను కూడా గెలవలేదని ఆయన విమర్శించారు. హరీశ్ రావు నాయకత్వం మార్చాలని చూస్తున్నారని, అందుకే కేటీఆర్ ఇప్పుడు కాంగ్రెస్ గురించి ఆలోచించడం లేదని అన్నారు. స్పీకర్ నిర్ణయాలు నచ్చకపోతే కోర్టులు ఉన్నాయని, అక్కడికి వెళ్లవచ్చని సూచించారు. కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో మూడు రోజులు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్‌లోని

మిగతాది 2 లో...

## గవర్నర్ కు అందజేశాం

**పీపీపీ విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు**

**గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అందజేసిన వైఎస్ జగన్**

**ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని తీవ్ర ఆరోపణల**

ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ : రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన



## సీఎం రేవంత్‌తో ఆర్బీఐ గవర్నర్ భేటీ

- విద్యుత్ రంగ సంస్కరణలను వివరించిన ముఖ్యమంత్రి
- బడ్స్ చట్టం నోటిఫై చేయాలని కోరిన ఆర్బీఐ గవర్నర్
- దేశ ఆర్థిక వృద్ధిపై ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు

తెలంగాణ, సందేశం టైమ్స్ : భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక విధానాలను ఆయన ప్రశంసించారు. ఆర్బీఐ బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంస్కరణల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఆర్బీఐ గవర్నర్‌కు వివరించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) వెల్లడించింది. ముఖ్యంగా విద్యుత్ రంగంలో చేపడుతున్న సంస్కరణలు,



## నేరస్తులకు ఉమ్మడి ఉచ్చు

**ఏకమైన హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసులు**

**నేర నియంత్రణపై మూడు కమిషనరేట్ల కీలక సమన్వయ సమావేశం**

**'జీరో డిలే' విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయం**

**పాత నేరస్తులు, రౌడీ షీటర్లపై ఉమ్మడి నిఘాకు ఆదేశాలు**

తెలంగాణ, సందేశం టైమ్స్ : హైదరాబాద్ మహానగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో భాగంగా మూడు కమిషనరేట్ల పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. పోలీస్ స్టేషన్ల పరిధులు, సరిహద్దులతో సంబంధం లేకుండా నేరం



## పోలవరం ప్రాజెక్టు పనులపై తీవ్ర విమర్శలు

**కూటమి ప్రభుత్వంలో కూడా పోలవరం పరిస్థితి మారలేదన్న ఉండవల్లి**

**సీఎం, మంత్రుల పర్యటనలతో పనుల్లో జాప్యం జరుగుతోందని వ్యాఖ్య**

**విఫలమైన కంపెనీకే మళ్ళీ డయాఫ్రం వాల్ పనులు అప్పగించారని విమర్శ**

ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ : రాష్ట్రంలో కొత్తగా కూటమి ప్రభుత్వం ఏర్పడినా పోలవరం ప్రాజెక్టు పనులు నత్తనడకనే



సాగుతున్నాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు

## కడియం శ్రీహరి చరిత్రహీనుడు

**రాజీనామా చేయాలి: తాటికొండ రాజయ్య**

**తాను బీఆర్ఎస్ సభ్యత్వాన్ని రద్దు చేసుకోలేదన్న కడియం**

**బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెప్పుకోవడం సిగ్గుచేటన్న రాజయ్య**

**ప్రతి వీధిలో శ్రీహరి దిష్టిబొమ్మలు వేలాడదీస్తామని హెచ్చరిక**



తెలంగాణ, సందేశం టైమ్స్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన నోటీసులకు కడియం చరిత్రహీనుడిలా వివరణ

# గవర్నర్ కు అందజేశాం

కోటి సంతకాల ప్రతులను నేడు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించామని జగన్ వెల్లడించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తూ, రైతులను మోసం చేస్తూ, ఇప్పుడు పేదల వైద్య విద్యను కూడా దూరం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఒక్కో కాలేజీకి ఏటా రూ.120 కోట్ల జీతాలను ప్రభుత్వమే చెల్లిస్తూ, దాని నిర్వహణను ప్రైవేటుకు అప్పగించడం భారీ కుంభకోణమని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఈ ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు, తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ ముఖ్య నేతలతో జగన్ సమావేశమయ్యారు. కేవలం రెండు నెలల్లో కోటి నాలుగు లక్షలకు పైగా సంతకాలు సేకరించడం చారిత్రాత్మకమని, ఇది ప్రజా ఉద్యమంగా మారిందని పార్టీ శ్రేణులను అభినందించారు. అనంతరం సంతకాల ప్రతులతో కూడిన వాహనాలను జెండా ఊపి లోక్‌భవన్‌కు పంపారు. సుమారు 40 మంది పార్టీ నాయకులతో కలిసి గవర్నర్‌ను కలిసిన జగన్, ప్రజల వ్యతిరేకతను ఆయనకు వివరించారు. ఈ ఉద్యమం ప్రజల నుంచి పుట్టిందని, పేదల హక్కులను కాపాడే వరకు కొనసాగుతుందని వైఎస్సార్‌సీపీ నేతలు స్పష్టం చేశారు.

# కడియం శ్రీహరి చరిత్రహీనుడు

ఇచ్చారని మండిపడ్డారు. ఈరోజు వరంగల్‌లో మీడియాతో మాట్లాడిన రాజయ్య... కడియం శ్రీహరి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్తున్నానని చెప్పి, ఇప్పుడు బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెప్పడం సిగ్గుచేటు. ఏమాత్రం నైతిక విలువలున్నా కడియం శ్రీహరి వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. బీఆర్ఎస్ పార్టీకి చేసిన ద్రోహానికి ముందుగా క్షమాపణ చెప్పాలి" అని రాజయ్య డిమాండ్ చేశారు. రాజీనామా చేయని పక్షంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ప్రతి వీధిలో ఆయన దిష్టిబొమ్మలు వేలాడదీస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో స్పీకర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మరోవైపు, స్పీకర్ నోటీసులపై కడియం శ్రీహరి బుధవారం లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. తాను కాంగ్రెస్‌లో చేరలేదని, బీఆర్ఎస్ సభ్యత్వాన్ని కూడా రద్దు చేసుకోలేదని తన వివరణలో స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదని, కేవలం తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కడియం వివరణపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# ఘనంగా బిఆర్ఎస్ యువ నాయకులు బిల్డర్ దివాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు..




**శేరిలింగంపల్లి సందేశం టైమ్స్ ప్రతినిధి..** నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ టిఆర్ఎస్ యువ నాయకులు బిల్డర్ దివాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను మియాపూర్ మయూరి నగర్ కమిటీ హాల్లో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు వారి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని, ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు . వారి జన్మదిన సందర్భంగా నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రంగనాయప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రవికిరణ్ , గాజుల సుజాత, బిఆర్ఎస్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాంబశివరెడ్డి, పాల్గొని వారిని శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్డర్ దివాకర్ రెడ్డి భగవంతుని ఆశీస్సులతో వ్యాపార రంగంలోను ,రాజకీయ రంగంలోను మరింత అభివృద్ధి చెందాలన్నారు. వారి జన్మదిన సందర్భంగా ఇక్కడ బ్లడ్ క్యాంపు ,ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని జన్మదినం సందర్భంగా అనవసరమైన ఖర్చులు పెట్టకుండా పదిమందికి ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేయడం వలన ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. బిల్డర్ దివాకర్ రెడ్డి గతంలోనూ వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని రాబోకాలంలో ఇలాంటి సేవలు మరిన్ని చేయాలన్నారు. బిల్డర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రదీప్, నిరుడు యాదగిరి ,జలగం చంద్రయ్య, నర్సింగరావు, శ్రీనివాస్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి గారూ! నిరుద్యోగ భృతి ఎప్పుడు?



**పులివెందుల డిసెంబర్ 18 సందేశం టైమ్స్** నిరుద్యోగ భృతి హామీని ఎప్పటి నుండి అమలు చేస్తారని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్యమంత్రిని సూటిగా ప్రశ్నించారు. గురువారం బద్వేల్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు కల్పిస్తామని ,ఉద్యోగం వచ్చినంతవరకు నెలకు 3000 రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని కూటమి పార్టీలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చాయి. సూపర్ సిక్స్ హామీలలో ఇది ప్రధానమైన హామీ. యువత ఈ హామీని నమ్మి కూటమి పార్టీలకు ఓటు వేశారు. గత ఎన్నికల్లో కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చేటందుకు ఇది ప్రధానమైన కారణం. కానీ దురదృష్టవశాత్తు అధికారంలోకి వచ్చి 18 నెలలు అయినప్పటికీ ఇంతవరకు ఈ హామీ అమలు కాలేదు. 3000 రూపాయలు కాదు కదా మూడు పైసలు కూడా ఇవ్వలేదు. ఈ 18 నెలల్లో ఒక్కొక్క నిరుద్యోగికి 54000 రూపాయలచొప్పున ప్రభుత్వం ఎగ్గొట్టింది. నిరుద్యోగిత శాతం ఆంధ్రప్రదేశ్లో ఎక్కువగా ఉండడం సోచనీయం. నిరుద్యోగిత శాతం జాతీయ స్థాయిలో 5.2 శాతం ఉండగా ఆంధ్రప్రదేశ్లో 8.2 శాతంగా ఉండడం గమనార్హం. పురుషుల్లో 7.2శాతం ఉండగా మహిళల్లో 10.1 శాతం ఉంది. మన పొరుగురాష్ట్రాలైన తెలంగాణలో నిరుద్యోగిత శాతం 5.7 శాతం, కర్ణాటకలో 2.8శాతం తమిళనాడులో 2.8శాతం కేరళలో 8 శాతం ఉండగా మన రాష్ట్రంలో 8.2 శాతం ఉంది. యువతను నమ్మించి మోసగించడం భావ్యం కాదు .ఇప్పటికైనా నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని ,వచ్చే జనవరి ఒకటో తేదీ నుంచి 3000 రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి అమలు చేయాలని తులసి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రగుడి అచ్యుతరాజు, కాంగ్రెస్ పార్టీ బద్వేలు పట్టణ శాఖ అధ్యక్షులు పగడాల నరసింహులు, బద్వేలు గ్రామీణ మండల శాఖ అధ్యక్షుడు అంబవరం సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బాసు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు పనులపై తీవ్ర విమర్శలు



తరచూ ప్రాజెక్టును సందర్శించడం వల్ల పనులు వేగవంతం కాకపోగా, మరింత జాప్యం జరుగుతోందని ఆయన ఆరోపించారు. వారి పర్యటనల సమయంలో మొత్తం అధికార యంత్రాంగం అంతా వారి చుట్టూనే తిరగాల్సి వస్తోందని, ఇది పనులపై ప్రభావం చూపుతోందని అన్నారు. ఈరోజు రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉండవల్లి మాట్లాడారు. పోలవరంలో గతంలో దెబ్బతిన్న డయాఫ్రం వాల్ స్థానంలో కొత్తది నిర్మిస్తున్నారని, అయితే గతంలో రూ.440 కోట్లతో డయాఫ్రం వాల్ విఫలం కాగా, అదే బావర్ కంపెనీకి ఇప్పుడు రూ.990 కోట్లతో పనులు ఎలా అప్పగించారని ప్రశ్నించారు. ఈ వైఫల్యంపై ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని నిలదీశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదం వల్లే డయాఫ్రం వాల్ దెబ్బతిందని గత సీఎం జగన్ స్పష్టం చేశారని గుర్తుచేశారు. పోలవరం డయాఫ్రం వాల్ వైఫల్యంపై నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ఉండవల్లి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమాచార హక్కు చట్టం కింద నివేదికను అడిగితే 'కాపీరైట్' వర్తిస్తుందని చెప్పడం దారుణమన్నారు. డయాఫ్రం వాల్ కొట్టుకుపోవడం మానవ తప్పిదమా లేక భారీ వరదల వల్ల జరిగిందా అనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సందర్భంగా, గతంలో జరిగిన గోదావరి పుష్కరాల తొక్కిసలాటకు ముహూర్తం అనే మూఢనమ్మకమే కారణమని కమిషన్ తేల్చినా, అప్పట్లో బీజేపీతో పొత్తులో ఉండటం వల్ల టీడీపీ ప్రభుత్వం మౌనంగా ఉందని ఉండవల్లి విమర్శించారు.

# నేరస్తులకు ఉమ్మడి ఉచ్చు



జరిగిన వెంటనే స్పందించేలా 'జీరో డిలే' విధానాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని స్పష్టం చేశారు. నేరస్తులు ఒకచోట నేరం చేసి మరో కమిషనరేట్ పరిధిలోకి పారిపోతున్న ఘటనలను అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, రాచకొండ సీపీ సుధీర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. పరిధుల పేరుతో పోలీసులు కాలయాపన చేయడం వల్ల నేరస్తులు తప్పించుకునే అవకాశం దొరుకుతోందన్నారు. నేరం ఎక్కడ జరిగినా, ఏ కమిషనరేట్ పరిధి అనేది చూడకుండా సమీపంలోని పోలీసులు వెంటనే స్పందించాలని ఆదేశించారు. పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై మూడు కమిషనరేట్ల పోలీసులు సంయుక్తంగా నిఘా పెట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఇంటెలిజెన్స్ సమాచారాన్ని పరస్పరం పంచుకుంటూ వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. శాంతిభద్రతలతో పాటు నగరంలోని ట్రాఫిక్ నిర్వహణపైనా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు కమిషనరేట్ల పరిధిలో భారీ వాహనాల 'నో ఎంట్రీ' సమయాలను ఒకేలా అమలు చేయాలని, ముఖ్యంగా రద్దీ సమయాల్లో ఈ వాహనాలను నగరం వెలుపలే నిలువరించాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సుల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పలువురు జాయింట్ సీపీలు, డీసీపీలు పాల్గొన్నారు

# నేరాలు ఎందుకు పెరిగాయి?




నేరాల రేటు 5.5 శాతం తగ్గిందని, ముఖ్యంగా మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని ఆయన వివరించారు. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గినప్పటికీ, కొన్ని జిల్లాల్లో వేర్వేరు కారణాలతో క్రైమ్ ట్రెండ్ పెరుగుతోందని తెలిపారు. ఉదాహరణకు, అన్నమయ్య జిల్లాలో వలస కూలీల కారణంగా కొన్ని నేరాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో డిటెక్షన్ రేటు 56 శాతంగా, రికవరీ రేటు 55 శాతంగా ఉందని తెలిపారు ఈ సందర్భంగా విజయవాడ సీపీ రాజశేఖర బాబు మాట్లాడుతూ, టెక్నాలజీ వినియోగంతో నేరాలను అదుపు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్, పశ్చిమగోదావరి సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీల అనుసంధానంతో మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. నగరంలో కమ్యూనిటీ సహకారంతో 10 వేల సీసీ కెమెరాలతో డ్యాష్ బోర్డును ఏర్పాటు చేశామని, ఫేస్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకుంటున్నామని వివరించారు. అయితే, మొత్తం మీద కొన్ని జిల్లాల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, క్షేత్రస్థాయిలో పరిస్థితులను చక్కదిద్ది, ప్రజలకు భద్రతాభావం కల్పించాలని పోలీసు ఉన్నతాధికారులకు గట్టిగా సూచించారు.

# కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరు

ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని అన్నారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. 12,702 పంచాయతీలకు 7,527 చోట్ల కాంగ్రెస్, 808 చోట్ల కాంగ్రెస్ రెబల్స్ గెలుపొందారని వెల్లడించారు. 66 శాతం ఫలితాలు కాంగ్రెస్, రెబల్స్ సాధించారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఈ ఎన్నికల్లో ఒక కూటమిగా పోటీ చేస్తే, బీఆర్ఎస్ పార్టీకి 3,511, బీజేపీకి 710 స్థానాలు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించినట్లుగా అర్థమైందని అన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగితే 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించిందని అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను తాము పాటిస్తామని, ప్రతిపక్షాలకు మాత్రం ఇంకా అహంకారం తగ్గలేదని విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అందిస్తున్న సంక్షేమ పథకాలు ఈ విజయానికి కారణమని అన్నారు.



# సీఎం రేవంత్‌తో ఆర్బీఐ గవర్నర్ భేటీ



మూడో డిస్కం ఏర్పాటు ప్రతిపాదన, సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను సీఎం ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా, అనియంత్రిత డిపాజిట్ స్కీమ్‌ల నిషేధ (బడ్స్) చట్టాన్ని రాష్ట్రంలో నోటిఫై చేయాలని ముఖ్యమంత్రిని ఆర్బీఐ గవర్నర్ కోరారు. యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యూఎల్ఐ), ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల వద్ద క్లెయిమ్ చేయని డిపాజిట్లపై ఆర్బీఐ చేపడుతున్న ప్రచారం గురించి కూడా ఆయన వివరించారు. రాష్ట్రం మరిన్ని సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మరోవైపు, భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా వృద్ధి చెందుతున్నందున, ద్రవ్యోల్బణం అదుపులో ఉన్నందున వడ్డీ రేట్లు చాలా కాలం పాటు తక్కువగానే ఉండే అవకాశం ఉందని బుధవారం గవర్నర్ వ్యాఖ్యానించినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ (ఎఫ్‌టీ) తన కథనంలో పేర్కొంది. యూరోపియన్ యూనియన్ (ఈయూ), అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు కుదిరితే దేశ ఆర్థిక వృద్ధి ఆర్బీఐ అంచనాలను మించిపోవచ్చని ఆయన చెప్పినట్లు ఆ కథనం వెల్లడించింది. ముఖ్యంగా అమెరికాతో ఒప్పందం వల్ల వృద్ధి రేటు అర శాతం పెరిగే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు.

## పైడిపల్లి గ్రామ సర్పంచ్ గా బెల్లూరి గీత-రవి భారీ మెజార్టీతో విజయం



**సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పైడిపల్లి గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బెల్లూరి గీత%-%రవి భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఎన్నికల ఫలితాల్లో ప్రత్యర్థులపై స్పష్టమైన ఆధిక్యతను కనబరిచిన బెల్లూరి గీత%-%రవికి గ్రామ ప్రజలు సంపూర్ణ మద్దతు అందించారు. ఫలితాలు వెలువడగానే కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుని మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బెల్లూరి గీత%-%రవి మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని, తనను ఆదరించి గెలిపించిన ప్రతి కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ఎలాంటి ఆపద వచ్చినా ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు

## సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ అపాయింట్‌మెంట్ లెటర్లు, ఐడీ కార్డుల పంపిణీ



**సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18** సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో అపాయింట్‌మెంట్ లెటర్లు, ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం సంగారెడ్డిలో నిర్వహించారు. నేషనల్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ కరీం ఆదేశాలు, స్టేట్ కన్వీనర్ షేక్ మహబూబ్ సూచనల మేరకు వైస్ ప్రెసిడెంట్ తమ్మనగారి నాగరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు శ్రీనివాస్ నాయక్, రవీందర్ రాజులకు అపాయింట్‌మెంట్ లెటర్లు, ఐడీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు జగత్ కృష్ణ లడ్డు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన సిందోల్ నూతన సర్పంచ్



**సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 18** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారు అందోల్ నియోజక వర్గం లోని రేగోడ్ మండలం సింధోల్ గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన ఎరుపుగొండ రవి , ఉప సర్పంచ్ మణెమ్మ యాదయ్య , వార్డు సభ్యులు పాండురావు , గొల్ల యాదయ్య , గోపాల్ , సుందరయ్య లను హైదరాబాద్ లోని తన నివాసం లో అభినందించారు. సింధోల్ గ్రామాభివృద్ధి కీ కృషి చేయాలని మంత్రి ఆకాంక్షించారు . నూతనంగా ఎన్నికైన సర్పంచ్ , ఉప సర్పంచ్ , వార్డ్ సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమం లో మాజీ %గ్లూజ% యాదగిరి , గోపన పల్లి రాచప్ప , మాణెప్ప , యువ నాయకులు రాజు పటేల్ , %ూా ఖ% ఆనంద్ , గ్రామ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి , సుభాష్ , పాపిరెడ్డి , భాను ప్రకాష్ , గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పాల్గోన్నారు .

## నూతన సర్పంచులను అభినందించిన - ఆవుల రాజిరెడ్డి ..





**సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (డిసెంబర్ 18 )** నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా సర్పంచులు సమిష్టిగా పనిచేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

## మెదక్‌లో గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతం



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 18 డిసెంబర్ 2025:** మెదక్ జిల్లాలో మూడు దశల్లో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా ముగిశాయి. రాష్ట్రంలో 89.37% పోలింగ్ రేటుతో మెదక్ జిల్లా ఐదవ స్థానాన్ని దక్కించుకున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే విధంగా ప్రజలు తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించడం గర్వకారణం. ఎన్నికలను విజయవంతం చేయడంలో అన్ని శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, పోలింగ్ సిబ్బంది, పోలీస్ యంత్రాంగం మరియు పాత్రికేయుల సహకారం ఎంతో కీలకం" అని తెలిపారు. జిల్లాలో నిర్వహించిన రెండో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు కూడా విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. మూడు దశల్లో జరిగిన పోలింగ్‌ను కలుపుకొని మొత్తం 89.37% పోలింగ్ నమోదై, పెద్ద ఎత్తున ప్రజల పాల్గొనడం ప్రత్యేకంగా ప్రశంసనీయమని కలెక్టర్ అన్నారు. ఈనెల 22వ తేదీన గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు వార్డు మెంబర్లుగా గెలుపొందిన అభ్యర్థుల పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుందని కూడా ఆయన తెలియజేశారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**సైబర్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**




**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18** సైబర్ నేరాల నుంచి ప్రజలను రక్షించేందుకు పోలీసు శాఖ విస్తృత చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ఈ క్రమంలో బుధవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆకర్షణీయమైన ప్రకటనలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మిస్తూ సైబర్ నేరగాళ్లు వివిధ రకాల ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రజలు సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 'డిజిటల్ అరెస్ట్' పేరుతో వీడియో కాల్స్ చేసి తాము పోలీసులమని చెప్పే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, అసలు డిజిటల్ అరెస్ట్ అనే విధానమే లేదని స్పష్టం చేశారు. నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్‌లు, వెబ్‌సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెప్పుతూ వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా లింకులు పంపి మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. అనుమానాస్పద కాల్స్, లింకులు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, ఇన్‌స్పెక్టర్లు రవి, సదా నాగరాజు, సైబర్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండండి

- ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండండి..
- డిజిటల్ అరెస్ట్ పేరుతో వీడియో కాల్స్ చేసి పోలీసులం అంటే నమ్మకండి..
- సైబర్ మోసం అని గుర్తిస్తే వెంటనే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు నమోసు చేయండి..
- సైబర్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.




**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 18డిసెంబర్** సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: సైబర్ నేరాల నుండి ప్రజలకు విముక్తి కల్పించాలని పోలీసు శాఖ చేస్తున్న విస్తృత ప్రయత్నంలో భాగంగా, ఈ రోజు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాన కల్పించే వివిధ రకాల ఆన్లైన్ మోసాలను సూచించే పోస్టర్లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆవిష్కరించారు. ఆకర్షణీయమైన ప్రకటనలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మిస్తూ సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలను పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ పోలీసు అధికారి కూడా నేరుగా వీడియో కాల్స్ చేయరాని, అసలు డిజిటల్ అరెస్ట్ అనేది లేదు అని గుర్తించాలని అన్నారు. నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్లను, వెబ్‌సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెప్పుతూ వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా లింకులు పంపి మోసపూరిత వాగ్దానాలతో ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారు అన్నారు. సైబర్ నేరస్తులు పన్నిన మోసపూరిత ఆఫర్లను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, అనుమానాస్పద కాల్స్ లేదా లింకులు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, ఇన్స్పెక్టర్స్ రవి, సదా నాగరాజు, సైబర్ సెల్ సిబ్బంది ఉన్నారు.

## రామేశ్వరం బండలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి ప్రిథ్వీరాజ్ ...



**సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి( డిసెంబర్ 18)** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీ రామేశ్వరం బండ గ్రామంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ జాతర మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, %వీణ=% ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి ప్రిథ్వీరాజ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ గారు మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి కృపతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ జాతర ప్రజల మధ్య ఐక్యతను, భక్తిని, సాంస్కృతిక విలువలను మరింత బలపరుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతిరెడ్డి , శంకర్ గారు, రాచమల్ల కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గుండ్లపల్లి సర్పంచ్‌గా స్వతంత్ర అభ్యర్థి నల్లగంతుల రవి ఘనవిజయం



**(సందేశం టైమ్స్):** గుండ్లపల్లి, డిండి మండల కేంద్రం, డిసెంబర్ 18 %-% నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని గుండ్లపల్లి మండల కేంద్రంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నల్లగంతుల రవి ఘన విజయం సాధించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులపై 333 ఓట్ల మెజారిటీతో నల్లగంతుల రవి సర్పంచ్ పదవిని కైవసం చేసుకున్నారు. బుధవారం ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యుల సమక్షంలో గురువారం నిర్వహించిన సమావేశంలో 13వ వార్డు మెంబర్‌గా ఎన్నికైన కౌసల్ రషీద్ గార్లను బీఆర్ఎస్ పార్టీ తరఫున ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సర్పంచ్ నల్లగంతుల రవి, ఉపసర్పంచ్ కౌసల్ రషీద్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా అందరితో కలిసి సమన్వయంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.



# ఆలయ చైర్మన్ భర్త నా విధులకు ఆటంకం కలిగిస్తున్నారు:ఆలయ ఈఓ భాగ్యలక్ష్మి

**ముక్కోటి ఏకాదశి ఎలా చేస్తారో చూస్తానని నా విధులకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించిన ఈఓ భాగ్యలక్ష్మి**





**ఘట్కేసర్ డిసెంబర్ 18 సందేశం టైమ్స్** మేడ్చల్ జిల్లా పోచారం సర్కిల్ యానంపేట్ లో గల శ్రీ భూనీళా సమేత రంగనాధస్వామి ఆలయ ఈఓ భాగ్యలక్ష్మి తనపై వస్తున్న అభియోగాలపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తీవ్రంగా కండించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తనపై ఆలయ పాలకమండలి లోని కొందరు వ్యక్తులు కక్షకట్టి వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకమండలి ప్రమాణ స్వీకారం రోజు నుండి ప్రతి మీటింగ్ లో తనను దుర్భాషలాడుతూ తీవ్ర ఒత్తిడికి లోను చేస్తున్నారని, తన విధులను తాను చేసుకోనివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ చైర్మన్ భర్త అయిన శ్రీశైలం, ఆలయ డైరెక్టర్లు శ్రీకాంత్, పోశెట్టి, లతో పాటు వీరారెడ్డి లు తమ విధులకు ఆటంకం కలిగిస్తూ మేము చెప్పినట్టే వినాలని హుకుం జారీ చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని, ముక్కోటి ఏకాదశి ఎలా చేస్తారో చూస్తామంటూ వార్నింగ్ ఇచ్చారన్నారు. గత వారం సిబ్బందిపై పెత్తనం చెలాయిస్తూ మమ్మల్ని కొట్టే ప్రయత్నం చేయగా పోలీసులను ఆశ్రయించామని అన్నారు. ఎప్పటిలాగే ప్రతీ వారం పల్లకి సేవలో పాల్గొంటూ, బ్రహ్మోత్సవాలల్లో కళ్యాణం తంతు నిర్వహిస్తూ ఈనాడు కావాలని కుల ప్రస్తావన తీసుకొచ్చామని తప్పుడు ఆరోపణలు చేస్తూ ఆలయ ప్రతిష్టని దెబ్బతీస్తున్నారని, భక్తుల మనోభవాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. వీరి వ్యవహర శైలి వల్ల గుడికి వచ్చే భక్తుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు చెప్పకుండా టికెట్స్ కట్ చేయవద్దని భక్తుల ముందే బెదిరిస్తున్నారని వాపోయారు. తన ఆమోదం లేకుండాగానే సొంత నిర్ణయాలతో గుడికి సంబంధించిన పనులు చేపడుతున్నారని తెలిపారు. తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ తమ విధులను నిర్వహించాల్సి వస్తుందని అన్నారు. ఆలయ అర్చకులకు భక్తులు సమర్పించే దక్షిణలో వాటా అడుగుతున్నారని వాపోయారు. ఇకనైనా తన పైన ఆలయం పైన చేస్తున్న తప్పుడు ఆరోపణలను మానుకోవాలని కోరారు. పత్రిక సమావేశంలో ఆలయ క్లర్క్ మనీషా, ఆలయ అర్చకులు నరేష్, రఘు, శ్రీనివాస్ లు పాల్గొన్నారు

# చేర్యాల మండల సర్పంచులు వీరే

**సిద్దిపేటజిల్లా డిసెంబర్18 సందేశం టైమ్స్ ప్రతినిధి బాలకిషన్ గౌడ్:** సిద్దిపేట జిల్లాలోని చేర్యాల మండలంలో ఇరవై గ్రామ పంచాయతీలకు బుధవారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరిగింది. మండలంలో మొత్తం ఓటర్లు ముప్పైమూడు వేల రెండువందల ఎనభైరెండు అందులో పురుషులు పదహారు వేల నాలుగు వందల ఇరవై మంది మహిళా ఓటర్లు పదహారు వేల ఎనిమిది వందల అరవై రెండు మంది పురుషులు ఉండగా అందులో పురుషులు ఇరవై నాలుగు వేల మూడు వందల ఇరవై మూడు మంది మహిళలు పద్నాలుగు వేల ఐదు వందల ఎనభై ఎనిమిది మంది ఓటును వినియోగించుకున్నారు. మొత్తంగా 86.87 శాతం పోలింగ్ నమోదు ఐనది. గ్రామాల వారీగా గెలుపొందిన అభ్యర్థులను చూసినట్లు అయితే కడవెరుగు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తాళ్లపల్లి రమేష్(కాంగ్రెస్), పోతిరెడ్డిపల్లి గ్రామంలో మేడబోయిన కుమార్(బీఆర్ఎస్), పెదరాజుపేట గ్రామంలో గర్నపల్లి పద్మ(బీఆర్ఎస్), నాగపురి గ్రామంలో బండమీది సంతోషి కరుణాకర్ (బీఆర్ఎస్), శభాష్ గూడెం గ్రామంలో మేడబోయిన శ్రీశైలం యాదవ్(బీఆర్ఎస్), గురజకుంట గ్రామంలో కాశెట్టి పాండు(బిజెపి), కొత్త దొమ్మాట గ్రామంలో పర్వతం ఎల్లమ్మ చంద్రయ్య(కాంగ్రెస్), అర్జున్ పట్ల గ్రామంలో లింగంపల్లి చంద్రశేఖర్ (ఇండిపెండెంట్) కమలాయపల్లి గ్రామంలో కొలుపుల భాగ్యలక్ష్మి యాదగిరి(కాంగ్రెస్), దొమ్మాట గ్రామంలో గంపల భవానీ కిషన్ (కాంగ్రెస్) ఆకునూరు గ్రామంలో కొమ్ముర్రవి (కాంగ్రెస్) రాంపూర్ గ్రామంలో శెట్టె కొమురయ్య (కాంగ్రెస్)కాశ గుడిసెలు గ్రామంలో ఆసియా బేగం (బీఆర్ఎస్) ముస్త్యాల గ్రామంలో మిల్లాపురం రజిత వరేష్(బీఆర్ఎస్)వీరన్నపేట గ్రామంలో ఎలికట్టె శైలజ శివశంకర్ (బీఆర్ఎస్)వేచరేణి గ్రామంలో పర్పాటకం వెంకటలక్ష్మి దుర్గారెడ్డి (బీఆర్ఎస్) తాడూరు గ్రామంలో నర్రా ఉపేందర్ రెడ్డి (బీఆర్ఎస్) చిట్యాలగ్రామంలో జానకి కృష్ణలీలా స్వామి(కాంగ్రెస్)దానంపల్లి గ్రామంలో రాచకొండ కనకయ్య (బీఆర్ఎస్) చుంచనకోట గ్రామంలో గొర్రె శ్రీనివాస్(సిపిఎం) వీరలు విజయడంకా మోగించి సోమవారం గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేయ బోతున్నారు. మొత్తంగా మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు గాను బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన పది మంది అభ్యర్థులు గా గెలుపొందగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏడుగురు అభ్యర్థులు, బీజేపీ నుంచి ఒకరు, సిపిఎం నుంచి ఒకరు, ఇండిపెండెంట్ ఒక అభ్యర్థి విజయంసాధించారు. పోలింగ్ కౌంటింగ్ సందర్భాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



**సందేశం టైమ్స్ తెలుగు దినపత్రిక యాదాద్రి ప్రతినిధి : డిసెంబర్ 18** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా అన్నారు. జిల్లా కేంద్రం లోని ఎస్ వి హోటల్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులపై దాడులు పెరగడం, అర్హులైన అందరికీ అందరికీ అక్రిడేషన్ కార్డులు కల్పించాలని, 50 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి జె యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం డి. ఫసిఓద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు కదిర్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.




## డాకూర్‌లో నూతన ప్రజాప్రతినిధులకు సన్మానం



**సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 28డిసెంబర్** సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం డాకూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రభు గారి వసంత్ రెడ్డి, ఏడో వార్డు సభ్యుడు మహమ్మద్ గౌస్‌లకు బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏడో వార్డు సభ్యుడు మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఏడో వార్డు అభివృద్ధే లక్ష్యంగా పారదర్శక పాలన అందిస్తానని, డాకూర్ గ్రామాన్ని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ సల్మాన్ ఖాన్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు

## పురుగుల మందు పేరుతో తుంగ మందు పిచికారీ.. అవగాహన లేమితో రెండు ఎకరాల వేరుశనగ పంట బూడిద - రైతుకు ప్రభుత్వం అండగా నిలవాలన్న విజ్ఞప్తి



**సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** వంగూరు మండలం తిరుమలగిరి గ్రామపంచాయతీ పరిధిలోని సాయి గుట్ట తండాకు చెందిన రాత్లావత్ తిరుపతయ్య అనే రైతు తన రెండు ఎకరాల భూమిలో సాగు చేసిన వేరుశనగ పంట చీడపురుగుల దాడికి గురవడంతో, పురుగుల మందు అనుకుని అనుకోకుండా తుంగ మందును పిచికారీ చేయగా రెండో రోజుకే పంట మొత్తం బూడిదగా మారి పూర్తిగా నాశనమైంది. ఈ ఘటనతో తీవ్ర పెట్టుబడి నష్టం వాటిల్లిన రైతు తిరుపతయ్య ప్రభుత్వం తనకు పంట నష్ట పరిహారం మంజూరు చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు. చదువు, సాంకేతిక అవగాహన లేకపోవడం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందని గ్రామస్థులు చెబుతుండగా, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చదువు లేని రైతులకు కూడా అర్థమయ్యే విధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, తప్పిదంతో నష్టపోయిన రైతుపై సానుభూతితో ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## భార్య సర్పంచ్.. భర్త వార్డు సభ్యుడు





**సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18** సంగారెడ్డి జిల్లా అందోల్ మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లి గ్రామపంచాయతీలో జరిగిన రెండవ విడత ఎన్నికల్లో భార్యాభర్తలు ఘన విజయం సాధించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కాంగ్రెస్ మద్దతుదారులైన టి. సునీత సర్పంచ్‌గా 70 ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా, ఆమె భర్త మహిపాల్ మూడవ వార్డు సభ్యుడిగా 52 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. విజయం సాధించిన దంపతులను గ్రామ కాంగ్రెస్ నాయకుడు మొగుల్లయ్య శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఒకే గ్రామపంచాయతీ కార్యవర్గంలో భార్య సర్పంచ్‌గా, భర్త వార్డు సభ్యుడిగా బాధ్యతలు చేపట్టడం సర్వత్రా ఆసక్తికర చర్చకు దారితీసింది. దంపతుల గెలుపుతో గ్రామంలో ఉత్సాహ వాతావరణం నెలకొనగా, కుటుంబ సభ్యులు, మద్దతుదారులు సంబరాల్లో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని విజేతలు ఈ సందర్భంగా తెలిపారు.

## బోరంచ గ్రామ ఉపసర్పంచ్‌గా మొల్ల కరిమ్ ఎన్నిక



**సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 18డిసెంబర్ సంగారెడ్డి జిల్లా** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండలం బోరంచ గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో రెండో వార్డు సభ్యుడిగా పోటీ చేసిన మొల్ల కరిమ్ 89 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. గురువారం గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో మొల్ల కరిమ్‌ను ఏకగ్రీవంగా ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్‌గా ఎన్నికైన మొల్ల కరిమ్ మాట్లాడుతూ బోరంచ గ్రామంలో మైనారిటీ వర్గం నుంచి తొలిసారిగా ఉపసర్పంచ్ పదవికి ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. తనకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు, ముఖ్యంగా మైనారిటీ సోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అందరితో కలిసి పనిచేస్తానని హామీ ఇచ్చారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times3-82, Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508206Gmail : sandeshamtimes@gmail.comWebsite: https://sandeshamtimes.comPublisher : MADDINENI NAGESWARA RAOAddress104, HILLS APARTMENT, Press (Name & Address)SUNDAY PRINTING PRESS3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH-522006